AP Non Resident Telugu Society

# E - Magazine March 2026 Edition



AP Non Resident Telugu Society

## Andhra Pradesh Non - Resident Telugu Society

(An Entity of Govt of AP)

## » విషయ సూచిక

**విషయం** **పేజి నెం.**

» క్రిమినల్ నేరాలు వాటి శిక్షలు-మినహాయింపులు 3
» P4 (Public-Private-People Partnership) Zero Poverty 5
» ప్రవాసాంధ్ర భరోసా బీమా – ప్రవాసాంధ్రులకు ఆర్థిక భద్రత 8
» ఏపీ పోలీస్ NRI సెల్ 10
» ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ... మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC) 12
» ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ముందస్తు చర్యలు 18
» ఆదిశంకరాచార్య జయంతి – ఆధ్యాత్మిక జ్ఞానానికి వెలుగుదీపం 19
» ఏప్రిల్ 18 - ప్రపంచ వారసత్వ దినోత్సవం (World Heritage Day) 21
» ఏప్రిల్ 26 - ప్రపంచ మేధస్సు సంపత్తి దినోత్సవం (World Intellectual Property Day) 24
» గోంగూర నిల్వ పచ్చడి 25


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# క్రిమినల్ నేరాలు వాటి శిక్షలు- మినహాయింపులు



వాహన ప్రమాదాల్లో మరణాలకు సంబంధించిన క్రిమినల్ నేరాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా పరిగణించబడుతున్నప్పటికీ, సౌదీ అరేబియా, కువైట్, మలేషియా దేశాల్లో శిక్ష విధానం మరియు బాధిత కుటుంబాల పాత్రలో స్పష్టమైన తేడాలు కనిపిస్తున్నాయి. సౌదీ అరేబియాలో ఇస్లామిక్ శరియా చట్టాల ఆధారంగా నిర్లక్ష్యంతో జరిగిన మరణాలను "షిభ్ అల్-అమ్ద్" (అర్ధ ఉద్దేశపూర్వక హత్య)గా పరిగణించి, ప్రధానంగా దియ్యా (రక్తపరిహారం) చెల్లింపుపై దృష్టి పెడతారు. బాధిత కుటుంబం క్షమాభిక్ష ఇస్తే నిందితుడికి జైలుశిక్ష తగ్గే అవకాశముండటం ఈ వ్యవస్థలో ప్రత్యేకత. సాధారణంగా ప్రమాద మరణాల్లో మరణదండన వర్తించదు; అయితే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే జైలు మరియు జరిమానాలు విధించబడతాయి. ఈ విధానం న్యాయాన్ని మాత్రమే కాకుండా సామాజిక సమన్వయాన్ని కూడా ప్రోత్సహిస్తుంది.

ఇక కువైట్‌లో సివిల్ లా వ్యవస్థ అమలులో ఉండి, నిర్లక్ష్యంతో జరిగిన మరణాలను క్రిమినల్ నేరంగా పరిగణించి జైలుశిక్షలు, జరిమానాలు విధిస్తారు. బాధిత కుటుంబం క్షమించినప్పటికీ కేసు నిలిపివేయబడదు, కానీ శిక్షలో కొంత ఉపశమనం లభించవచ్చు. ఇక్కడ క్రిమినల్ శిక్షతో పాటు సివిల్ పరిహారం కూడా అమలులో ఉంటుంది, దీని ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక న్యాయం కల్పించబడుతుంది. ప్రమాద తీవ్రతను బట్టి శిక్షలు మారుతూ, కార్యాలయ నిర్లక్ష్యం వంటి సందర్భాల్లో యజమానులపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

మలేషియాలో కామన్ లా విధానం ప్రకారం నిర్లక్ష్యంతో జరిగిన మరణాలు సెక్షన్ 304A కింద విచారణకు వస్తాయి. ప్రమాదకర డ్రైవింగ్ వల్ల మరణాలు సంభవిస్తే రోడ్డు రవాణా చట్టం కింద కఠిన శిక్షలు విధించబడతాయి. మద్యం లేదా మాదక ద్రవ్యాల ప్రభావంలో డ్రైవింగ్ చేసిన సందర్భాల్లో మరింత తీవ్రమైన శిక్షలు అమలులో ఉంటాయి. 2023లో మరణదండన రద్దు చేయబడటం




మలేషియా న్యాయవ్యవస్థలో కీలక మార్పు. ఇక్కడ బాధిత కుటుంబాలకు సివిల్ నష్టపరిహారం పొందే అవకాశం ఉన్నప్పటికీ, శిక్ష విధానం పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటుంది.

మొత్తంగా చూస్తే, సౌదీ అరేబియా బాధిత కుటుంబ క్షమాభిక్షను ప్రధానంగా పరిగణించే విధానాన్ని అనుసరిస్తే, కువైట్ ప్రభుత్వం మరియు కుటుంబం మధ్య సమతుల్యతను పాటిస్తుంది. మలేషియా మాత్రం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో శిక్ష విధానాన్ని కొనసాగిస్తుంది. ఈ మూడు విధానాలు న్యాయ వ్యవస్థల్లో ఉన్న సాంస్కృతిక, చట్టపరమైన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి. పేద నిందితుల విషయంలో పశ్చాత్తాపం వ్యక్తం చేయడం, పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలు శిక్ష తగ్గింపుకు దోహదపడే సాధారణ వ్యూహాలుగా కనిపిస్తున్నాయి.




info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# P4 (Public-Private-People Partnership)

# Zero Poverty




"స్వర్ణ ఆంధ్ర విజన్ 2047"లో భాగంగా రాష్ట్రాన్ని 2029 నాటికి పేదరిక రహితం (Zero Poverty) చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం – P4. ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రజలు కూడా అభివృద్ధి ప్రక్రియలో భాగమవ్వడమే P4 మోడల్. ఇది సమగ్ర అభివృద్ధికి దోహదపడే శక్తివంతమైన విధానం. ఆంధ్రప్రదేశ్‌లో P4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం చాలా ప్రత్యేకంగా, పేదరిక నిర్మూలన లక్ష్యంతో అమలు చేస్తోంది. ఇది సాధారణ పథకం కాదు. సమాజంలో పేదరికాన్ని తొలగించే ఉద్యమం. Public (ప్రభుత్వం) + Private (ప్రైవేట్ సంస్థలు) + People (ప్రజలు) + Partnership (భాగస్వామ్యం) ఈ మూడు వర్గాలు కలిసి పని చేస్తే అభివృద్ధి వేగంగా, సమర్థవంతంగా జరుగుతుంది. ఈ పథకం ఉద్దేశ్యం ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, పారదర్శకత మరియు బాధ్యతను పెంపొందించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం మరియు స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు అమలు




చేయడం. ఈ విధానం ద్వారా ఆర్థికంగా బలమైన పౌరులు (మార్గదర్శులు) ముందుకు వచ్చి, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు (బంగారు కుటుంబాలు)కు సహాయం, మార్గదర్శనం, మెంటారింగ్ అందిస్తారు. “ప్రతి కుటుంబం అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే నిజమైన సమృద్ధి సాధ్యం” అనే నమ్మకం మీద ఈ P4 సూత్రం ఆధారపడి ఉంది.

P4 కార్యక్రమాన్ని స్థిరీకరించడానికి మరియు విస్తరించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం Swarna Andhra P4 Foundation (SAPF) అనే ప్రధాన సంస్థను (Nodal agency) ఏర్పాటు చేసింది.

SAPF ప్రధానంగా P4 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం, అన్ని భాగస్వాములతో (ప్రభుత్వం, NRIs, సంస్థలు) సమన్వయం, ప్రతి బంగారు కుటుంబానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మార్గదర్శులు ఉండేలా చూడడం, CSR, అంతర్జాతీయ నిధులను సమర్థంగా వినియోగించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తుంది.

ఈ ప్రోగ్రామ్‌లో ముఖ్యంగా రాష్ట్రంలోని Top 10% ధనికులను, 20 % పేద కుటుంబాలను కనెక్ట్ చేస్తారు. గ్రామ సభల ద్వారా పేద కుటుంబాలను గుర్తిస్తారు. ఇప్పటికి సుమారు 30 లక్షల కుటుంబాలను గుర్తించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకంలో NRIs, వ్యాపారులు, ధనికులు, కంపెనీలు పాల్గొంటారు. ప్రతి మార్గదర్శి ఒక కుటుంబాన్ని / గ్రామాన్ని దత్తత తీసుకుని, విద్య, ఆరోగ్యం, ఉద్యోగం, స్కిల్ డెవలప్మెంట్ , మెంటరింగ్ లో సహాయం చేస్తారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ప్రత్యక్షంగా డబ్బు ఇవ్వదు. ఒక సమన్వయకర్త గా పనిచేస్తుంది. డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ద్వారా ట్రాకింగ్ చేస్తుంది. డిజిటల్ & ట్రాకింగ్ సిస్టమ్ వల్ల ప్రతి కుటుంబ ప్రోగ్రెస్‌ను real-time tracking

చేయవచ్చు. పారదర్శకత ఉంటుంది.

## APలో P4 ప్రోగ్రామ్ ఒక రెవల్యూషనరీ మోడల్.

ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న P4 (Public-Private-People Partnership) ప్రోగ్రామ్‌లో NRIల పాత్ర (Non-Resident Indians) చాలా కీలకమైనది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు — మార్గదర్శనం మరియు అవకాశాల సృష్టి అనే రెండు ముఖ్యమైన అంశాలపై ఆధారపడి ఉంటుంది.

## P4లో NRIల పాత్ర

NRIలు ఈ ప్రోగ్రామ్‌లో Mentor / Guide గా ఉంటారు. ఒక పేద కుటుంబాన్ని (Bangaru Kutumbam) దత్తత తీసుకుంటారు. వారికి జీవితంలో ఎదగడానికి దిశా నిర్దేశం ఇస్తారు. NRIలు ఒక కుటుంబం / పలు కుటుంబాలు దత్తత తీసుకుని వారి అవసరాలు పిల్లల చదువు, ఆరోగ్యం, ఉపాధి చూసుకుంటారు. దీన్ని long-term support model అంటారు. పేద పిల్లలకు స్కాలర్‌షిప్స్, డిజిటల్ విద్య, విదేశీ exposure guidance ఇస్తారు. యువతకు స్కిల్ ట్రైనింగ్, ఉద్యోగ మార్గదర్శనం చేస్తారు. NRIలు తమ కాంటాక్ట్స్ & నెట్‌వర్క్ ఉపయోగించి ఉద్యోగాలు కల్పిస్తారు. ఇంటర్న్‌షిప్స్ ఇస్తారు. విదేశీ అవకాశాలపై మార్గదర్శనం ఇస్తారు.

NRIలు కేవలం కుటుంబాలకే కాకుండా ఒక గ్రామాన్ని కూడా దత్తత తీసుకోవచ్చు. అభివృద్ధి పనులు చేయవచ్చు ఉదా : స్కూల్స్, హాస్పిటల్స్, నీటి సదుపాయాలు వగైరా, అత్యవసర సందర్భాల్లో వైద్య ఖర్చులు, ఉన్నత విద్య ఫీజులు, చిన్న వ్యాపారాల ప్రారంభంలో సహాయం. NRIలు తమ అంతర్జాతీయ అనుభవం ఉపయోగించి కొత్త ఆలోచనలు తీసుకురావడం, డిజిటల్ సొల్యూషన్స్ ఇవ్వడం, స్టార్టప్ గైడెన్స్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి సహాయం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో రికార్డ్ అవ్వడం వల్ల NRIలు తమ దత్తత కుటుంబ ప్రోగ్రెస్‌ను ట్రాక్ చేయగలరు. ముఖ్యంగా NRI లు "Donor గా కాకుండా Developer" గా,"Sponsor కాకుండా Supporter + Mentor గా వ్యవహరిస్తున్నారు.

## P4 లో ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, ప్రజల పాత్ర

### 1. ప్రభుత్వం (Public)

* విధానాలు రూపొందించడం
* నిధులు మరియు అనుమతులు ఇవ్వడం
* పర్యవేక్షణ చేయడం

### 2. ప్రైవేట్ రంగం (Private):

* సాంకేతిక నైపుణ్యం అందించడం
* పెట్టుబడులు పెట్టడం
* ప్రాజెక్టుల అమలు

### 3. ప్రజలు (People):

* అవసరాలను తెలియజేయడం
* అమలులో భాగస్వామ్యం
* పర్యవేక్షణ మరియు అభిప్రాయాలు ఇవ్వడం

## ప్రయోజనాలు

* అభివృద్ధి పనుల్లో ప్రజల విశ్వాసం పెరుగుతుంది
* ప్రాజెక్టులు నాణ్యతతో పూర్తి అవుతాయి
* అవినీతి తగ్గుతుంది
* స్థానిక సమస్యలకు త్వరగా పరిష్కారం లభిస్తుంది

# ప్రవాసాంధ్ర భరోసా బీమా – ప్రవాసాంధ్రులకు ఆర్థిక భద్రత




ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీఎస్ (APNRTS) ద్వారా "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అమలు చేస్తోంది. విదేశాల్లో పనిచేస్తున్న లేదా చదువుతున్న తెలుగు ప్రజలకు ఈ పథకం ఆర్థిక రక్షణను కల్పిస్తుంది.

రోజుకు కేవలం 55 పైసలు చెల్లిస్తే చాలు, రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా రక్షణ పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుంది."ఇది కేవలం బీమా మాత్రమే కాదు – ప్రవాసాంధ్రులకు, వారి కుటుంబాలకు ఒక పెద్ద భరోసా" అనే భావనతో ఈ పథకం రూపొందించబడింది.

## బీమా పొందేందుకు అర్హతలు

* 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.

## బీమా ప్రీమియం

* ఉద్యోగులు / వలస కార్మికులు – 3 సంవత్సరాలకు కేవలం రూ.590
* విద్యార్థులు – 1 సంవత్సరానికి కేవలం రూ.218

## బీమా ద్వారా లభించే ప్రయోజనాలు

* బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తూ మరణించినా లేదా ప్రమాదం వల్ల శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుంది.
* ప్రమాదవశాత్తూ మరణించిన వారి భౌతిక కాయాన్ని స్వదేశానికి తరలించేందుకు అయ్యే ఖర్చులు చెల్లింపు. అలాగే ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగిన వ్యక్తి ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లిస్తారు.
* ప్రమాదవశాత్తూ మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల కోసం బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ.50,000 వరకు సహాయం అందుతుంది.
* ప్రమాదవశాత్తూ గాయపడిన వ్యక్తి లేదా అనారోగ్యంతో

చికిత్స పొందాల్సి వచ్చినప్పుడు ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.1 లక్ష వరకు చెల్లింపు ఉంటుంది.

* ప్రమాదం లేదా అనారోగ్యం వల్ల ఉద్యోగం చేయలేని స్థితి ఏర్పడితే, బాధితుడు ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లించబడతాయి.
* బీమా చేయబడిన ప్రవాసాంధ్ర మహిళా ఉద్యోగులకు ప్రసూతి సంబంధిత ఖర్చులకు సహాయం అందుతుంది:
* సాధారణ ప్రసూతికి రూ.35,000 వరకు
* సిజేరియన్ ఆపరేషన్‌కు రూ.50,000 వరకు (పాలసీ జారీ అయిన తేదీ నుండి కనీసం 9 నెలల కాలవ్యవధి పూర్తి అయితే మాత్రమే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.)
* ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏవైనా సమస్యలు తలెత్తితే, వాటి పరిష్కారం కోసం అయ్యే న్యాయ ఖర్చులకు రూ.45,000 వరకు సహాయం అందించబడుతుంది.

## విద్యార్థులకు లభించే ప్రయోజనాలు

* బీమా తీసుకున్న విద్యార్థి ప్రమాదవశాత్తూ మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుంది.
* ప్రమాదవశాత్తూ మరణించిన విద్యార్థి భౌతిక కాయాన్ని స్వదేశానికి తరలించేందుకు అయ్యే ఖర్చులు చెల్లిస్తారు. అలాగే ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగిన విద్యార్థి ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లిస్తారు.
* ప్రమాదవశాత్తూ గాయపడిన లేదా అనారోగ్యానికి గురైన విద్యార్థి చికిత్స కోసం అయ్యే ఆసుపత్రి ఖర్చులకు రూ.1 లక్ష వరకు బీమా ద్వారా చెల్లింపు లభిస్తుంది.
* ప్రమాదం లేదా అనారోగ్యం కారణంగా చదువు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడితే, విద్యార్థి ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లించబడతాయి.

## కావాల్సిన పత్రాలు

* పాస్‌పోర్ట్ ముందు పేజీ
* పాస్‌పోర్ట్ వెనుక పేజీ
* విదేశీ నివాస ధృవీకరణ పత్రం (వీసా / సివిల్ ఐడి / ఆఫర్ లెటర్)

## మరిన్ని వివరాల కోసం

ఏపీఎన్ఆర్టీఎస్ (APNRTS) 24/7 హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి
ఫోన్ నంబర్: +91 863 2340678
వాట్సాప్: +91 85000 27678
ఈ-మెయిల్: insurance@apnrts.com
పీవీబీ నమోదు (Registration):
https://apnrts.ap.gov.in/insurance

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఈ ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం రూపొందించబడింది. ఈ బీమా పథకంలో చేరినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలపై ఎటువంటి ప్రభావం ఉండదు. ప్రవాసాంధ్రుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు యథావిధిగా కొనసాగుతాయి. కాబట్టి ఎలాంటి అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదు.

## ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు వివరాలు

(01.03.2026 నుండి 28.03.2026 వరకు)

* ఉద్యోగులు/వలస కార్మికులు: 5091
* విద్యార్థులు: 30
* మొత్తం నమోదులు: 5121

"ఆలస్యం అమృతం విషం" అని పెద్దలు చెప్పారు.
ప్రవాసాంధ్రులారా... ఇక ఎందుకు ఆలస్యం?
ఈ రోజే ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకంలో చేరండి.
మీకు తెలిసిన ఇతర ప్రవాసాంధ్రులను కూడా ఇందులో చేరేందుకు ప్రోత్సహించండి.

# ఏపీ పోలీస్ NRI సెల్



విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల భద్రత, హక్కులు, గౌరవాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ లక్ష్యంతో ఏపీ పోలీస్ NRI సెల్ ని ఏర్పాటు చేసింది. అది ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS)కు చెందిన అధికారిక విభాగంగా పనిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులకు ఇది ప్రభుత్వ భరోసాగా నిలుస్తోంది. విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారం, నివాసం లేదా ఇతర కారణాల కోసం వెళ్లిన వారు ఎదుర్కొనే అనేక సమస్యలకు చట్టపరమైన మార్గదర్శకం, పోలీస్ సహాయం, విచారణ అందించడం ఈ సెల్ ప్రధాన లక్ష్యం.




## AP Investment Safety & Security Cell

### 1. Case Details – February

Section / Department: APNRI Cell

| Category | No. of Cases |
|---|---|
| Property Disputes with criminal intimidation | 02 |
| Marital / Cheating | 05 |
| Others | 05 |
| Total Cases Received | 12 |

### 2. Calls Received and Made

| Description | No. of Calls |
|---|---|
| Incoming Calls | 110 |
| Outgoing Calls | 127 |
| WhatsApp Calls | 58 |
| Total Calls | 295 |


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678




### 3. Action Taken – for the previous month (February)

| Status | No. of Cases |
|---|---|
| Under Investigation | 15 |
| Petition Pending at Court | 0 |
| Resolved | 01 |
| Details Required from Petitioner | 0 |
| Total Cases | 16 |

### 4. Country-wise Case Distribution

| S. No. | Country | Total Cases |
|---|---|---|
| 1 | USA | 07 |
| 2 | Australia | 01 |
| 4 | Middle East | 02 |
| 6 | UK | 01 |
| 8 | New Zealand | 01 |
| | Total | 12 |

### 5. Action Taken – Department-wise

| Action | No. of Cases |
|---|---|
| Informed to Revenue Authorities | 0 |
| Informed to Local Police | 10 |
| Currently with CID (NRI Cell) sent for approval | 02 |
| Others (Intelligence, Municipal Authorities, APNRT, Labour Dept., RDO, RERA, Civil Court Advice, etc.) | 0 |
| Details Required from Petitioner | 0 |
| Resolved | 0 |
| Cases Pending in Court | 0 |
| To Settle with Elders | — |
| Grand Total for February | 12 |

### 6. Action Taken Report – From 2018 to Present

| Status | No. of Cases |
|---|---|
| Resolved | 1241 |
| In Progress | 145 |
| Total Cases | 1386 |

# ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

# మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC)





ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పూర్తి ప్రభుత్వ సంస్థ. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న అలాగే తిరిగి రాష్ట్రానికి వచ్చే తెలుగు ప్రవాసులు (NRIs/ మైగ్రెంట్స్) కోసం సంక్షేమం, భద్రత, సేవలు, అభివృద్ధి మరియు అనుసంధానం కల్పించే ప్రధాన నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోంది.

## APNRTS సంస్థ వివిధ ఉచిత సేవలను అందించేందుకు అనేక విభాగాల ద్వారా పని చేస్తోంది. వాటిలో ముఖ్యమైనవి:

* మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC): విదేశాలకు వెళ్లే లేదా అక్కడ పనిచేస్తున్న మైగ్రెంట్స్కు మార్గదర్శకత్వం, సహాయం, ఫిర్యాదు పరిష్కారం వంటి సేవలు అందిస్తుంది.
* ఇన్వెస్ట్మెంట్స్ విభాగం: విదేశాల్లో ఉన్న NRIsను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సహిస్తుంది.
* APNRT ట్రస్ట్: అత్యవసర పరిస్థితుల్లో సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

ఈ విధంగా APNRTS సంస్థ, రాష్ట్రానికి చెందిన ప్రవాస తెలుగు ప్రజలకు సమగ్ర సహాయం అందిస్తూ, వారి అభివృద్ధి మరియు భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోంది.

## మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC):

"మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC)" విదేశాలకు వెళ్లాలనుకునే వారు (Potential / Intending Migrants) మరియు ఇప్పటికే విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు (NRTs) కు సమగ్ర సహాయం

అందించే కేంద్రంగా పనిచేస్తుంది. ఈ కేంద్రం ద్వారా విదేశీ వలసకు సంబంధించిన అన్ని అంశాలపై సమాచారం, మార్గదర్శకత్వం, సలహాలు మరియు కౌన్సిలింగ్ అందించబడుతుంది.

### విదేశాలకు వెళ్లే ప్రక్రియలో అవసరమైన:

* చట్టపరమైన మరియు నియంత్రణ నిబంధనలు
* డాక్యుమెంటేషన్ విధానాలు
* వివిధ దేశాల చట్టాలు, విధానాలు
* లీగల్ మైగ్రేషన్ విధానం
* విదేశాల్లో పని చేసే సమయంలో ఎదురయ్యే సమస్యలు

ఇవన్నీ గురించి స్పష్టమైన అవగాహన కల్పించబడుతుంది. అదనంగా, ఈ సేవలన్నీ సంవత్సరం పొడవునా 24/7 పనిచేసే హెల్ప్లైన్ ద్వారా అందుబాటులో ఉంటాయి. అంటే, ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు మైగ్రెంట్స్కు తక్షణ సహాయం అందించే విధంగా MRC పనిచేస్తుంది.

## APNRT సొసైటీ 24/7 హెల్ప్లైన్ – మార్చి 2026

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) యొక్క 24/7 హెల్ప్లైన్ సంస్థకు ముఖచిత్రంలా పనిచేస్తూ, సంవత్సరానికి 365 రోజులు, 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉంటుంది. ఈ హెల్ప్లైన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులు (NRTs) యొక్క సమస్యలను పరిష్కరించడం, వారి అవసరాలను తీర్చడం, అవసరమైనప్పుడు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. సగటున ప్రతి నెల 2,500కు పైగా కాల్స్ అందుకుంటూ, CRM మరియు WhatsApp కాల్స్ సహా సేవలు అందిస్తోంది.

### అందించే సేవలు

హెల్ప్లైన్ ద్వారా NRTలకు సంబంధించిన వివిధ సేవలపై సహాయం అందించబడుతుంది:

* అంబులెన్స్ అభ్యర్థనలు (Ambulance Requests)
* ఎక్స్‌గ్రేషియా సహాయం (Ex-Gratia)
* ఫిర్యాదుల పరిష్కారం (Grievance Redressal)
* అమ్నెస్టీ సేవలు (Amnesty)
* దేవాలయ యాత్రలు (Temple Travel)
* అత్యవసర రిపాట్రియేషన్ (Emergency Repatriation)
* మృతదేహాల రవాణా (Transportation of Mortal Remains)
* ప్రవాసాంధ్ర భరోసా బీమా (Pravasandhra Bharosa Bima)
* విద్యా వాహిని (Vidya Vahini)
* APNRT ట్రస్ట్ సేవలు
* AP NRI పోలీస్ సెల్
* పెట్టుబడుల సమాచారం (Investments)
* ఇతర సేవలు (Miscellaneous Services)

### మార్చి 2026 కాల్ వివరాలు

మార్చి 2026 నెలలో, NRTల అవసరాలను తీర్చడానికి మొత్తం 2,999 కాల్స్ హెల్ప్లైన్ సిబ్బంది అటెండ్ చేశారు.

* మొత్తం కాల్స్: 2,999
* ఇన్కమింగ్ కాల్స్: 1,445
* అవుట్బౌండ్ కాల్స్: 669
* వాట్సాప్ కాల్స్: 885

APNRTS హెల్ప్లైన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులకు అత్యవసర సమయంలో ఒక నమ్మకమైన సహాయక వేదికగా నిలుస్తోంది. ఇది వేగవంతమైన స్పందనతో, సమగ్ర సేవలతో NRTల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తోంది.




MRC ఫిర్యాదులు (Grievances) –ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) హెల్ప్లైన్ ద్వారా ప్రతి నెల సగటున 25కు పైగా ఫిర్యాదులు అందుతుంటాయి. ఈ ఫిర్యాదులు ప్రధానంగా ఇబ్బందుల్లో ఉన్న NRT మైగ్రెంట్స్, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన అధికారుల నుండి వస్తాయి. “MRC Grievances” అనేది APNRTS అందించే ఉచిత సేవ. ఇది ఇబ్బందుల్లో ఉన్న మైగ్రెంట్స్ మరియు వారి కుటుంబాలకు సహాయం చేయడానికి రూపొందించబడింది.

## పరిష్కార విధానం

ఫిర్యాదు స్వభావాన్ని బట్టి మైగ్రెంట్ ఉన్న దేశంలోని భారత రాయబార కార్యాలయానికి (Embassy of India) అధికారిక లేఖ/ ఈమెయిల్ పంపబడుతుంది. కేసు వివరాలు తెలియజేసి, ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా వ్యక్తిని సురక్షితంగా భారతదేశానికి తిరిగి తీసుకురావడం (Repatriation) పై దృష్టి ఉంటుంది. మార్చి 2026 నెలలో మొత్తం 36 వివిధ MRC ఫిర్యాదులు అందాయి. వాటి ప్రస్తుత స్థితి (status) ప్రకారం తగిన చర్యలు కొనసాగుతున్నాయి. MRC ఫిర్యాదు సేవలు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు మైగ్రెంట్స్కు ఒక అత్యంత కీలక సహాయక వ్యవస్థగా నిలుస్తున్నాయి. ఈ సేవల ద్వారా తక్షణ స్పందన, సమన్వయం, మరియు సమస్యల పరిష్కారం సాధ్యమవుతోంది

## సాధారణంగా వచ్చే ఫిర్యాదులు

MRCకి వచ్చే ముఖ్యమైన సమస్యలు:

* రిపాట్రియేషన్ (దేశానికి తిరిగి పంపించడం)
* మృతదేహాల రవాణా (Mortal Remains Transportation)
* అక్రమ ఏజెంట్లపై ఫిర్యాదులు
* మరణించిన సందర్భాల్లో డాక్యుమెంట్ల బదిలీ సహాయం
* కార్మిక హక్కుల ఉల్లంఘనలు (ఉదా: జీతాలు ఇవ్వకపోవడం)
* రిక్రూటింగ్ ఏజెంట్ల సమస్యలు
* స్పాన్సర్ / యజమాని సమస్యలు
* ఒప్పంద సమస్యలు (Contract Issues)
* శారీరక / లైంగిక వేధింపులు
* నష్టపరిహారం మరియు ఇతర ప్రయోజనాల క్లెయిమ్ సహాయం
* వ్యక్తుల ఆచూకీ కనుగొనడం (Tracing whereabouts)
* మానవ అక్రమ రవాణా (Human Trafficking)
* విదేశాల్లో జైలులో ఉండటం (Imprisonment)
* డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధం
* డాక్యుమెంట్స్ లేని కార్మికులు (Undocumented Workers)

| S. No | Domicile District | Country | Category |
|---|---|---|---|
| 1 | Nellore | Saudi Arabia | Imprisoned Abroad |
| 2 | Ananthapuram | West Africa | Missing |
| 3 | West Godavari | Saudi Arabia | Repatriation |
| 4 | West Godavari | UAE | Repatriation |
| 5 | Guntur | Australia | Missing |
| 6 | Krishna | Oman | Repatriation |
| 7 | Visakhapatnam | Kuwait | Detention/Jails |
| 8 | Konaseema | Kuwait | Repatriation |
| 9 | Kakinada | UK | TMR |
| 10 | YSR Kadapa | UAE | Repatriation |
| 11 | Guntur | Finland | TMR |
| 12 | Ananthapuram | Australia | Antecedents |
| 13 | Nellore | UAE | TMR |
| 14 | Konaseema | Kyrgyzstan | Antecedents |
| 15 | Nellore | Kuwait | TMR |
| 16 | YSR Kadapa | Kuwait | TMR |
| 17 | Tirupati | Kuwait | TMR |
| 18 | Konaseema | Kyrgyzstan | Antecedents |
| 19 | NTR | Philippines | Antecedents |
| 20 | YSR Kadapa | China | Antecedents |
| 21 | Tirupati | China | Antecedents |
| 22 | Bapatla | China | Antecedents |
| 23 | NTR | Ukraine | Antecedents |
| 24 | Srikakulam | China | Antecedents |
| 25 | Sri Sathya Sai | China | Antecedents |
| 26 | Guntur | China | Antecedents |
| 27 | Visakhapatnam | Ukraine | Antecedents |
| 28 | Kakinada | Qatar | Antecedents |
| 29 | Kurnool | Philippines | Antecedents |
| 30 | Vizianagaram | China | Antecedents |
| 31 | Chittoor | China | Antecedents |
| 32 | Annamayya | Philippines | Antecedents |
| 33 | Tirupati | kazakhstan | Antecedents |
| 34 | Kurnool | Philippines | Antecedents |
| 35 | West Godavari | Kyrgyzstan | Antecedents |
| 36 | Kurnool | China | Antecedents |
| 37 | Srikakulam | UAE | Repatriation |
| 38 | Srikakulam | UAE | Missing |
| 39 | Annamayya | Oman | Repatriation |
| 40 | West Godavari | Oman | Repatriation |
| 41 | West Godavari | Germany | Repatriation |
| 42 | YSR Kadapa | Kuwait | Repatriation |
| 43 | West Godavari | Oman | Repatriation |
| 44 | Prakasam | USA | Missing |
| 45 | Annamayya | Bahrain | Repatriation |
| 46 | Annamayya | Kuwait | Repatriation |
| 47 | Eluru | Kuwait | Repatriation |
| 48 | Tirupati | Oman | Repatriation |
| 49 | Alluri Sitharama Raju | Kuwait | Repatriation |
| 50 | Konaseema | Malaysia | Repatriation |
| 51 | Chittoor | Saudi Arabia | TMR |
| 52 | West Godavari | Qatar | Repatriation |
| 53 | West Godavari | Qatar | Repatriation |
| 54 | West Godavari | UAE | Repatriation |
| 55 | Vizianagaram | UAE | Repatriation |
| 56 | Srikakulam | Iran | Repatriation |
| 57 | Konaseema | Oman | Repatriation |
| 58 | Konaseema | Saudi Arabia | Repatriation |
| 59 | Nellore | UAE | Repatriation |
| 60 | Guntur | Mexico | TMR |
| 61 | West Godavari | UAE | Detention/Jails |
| 62 | West Godavari | UAE | Detention/Jails |
| 63 | Konaseema | Kuwait | Repatriation |
| 64 | Kakinada | UAE | Repatriation |
| 65 | Palnadu | Canada | Missing |




ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) విదేశాల్లో మరణించిన మైగ్రెంట్ల మృతదేహాలను లేదా అత్యంత తీవ్ర అనారోగ్యంతో ఉన్న స్ట్రెచర్పై ప్రయాణించాల్సిన రోగులను విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం లేదా నివాస ప్రాంతానికి తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను అందిస్తోంది. ఈ సేవ ద్వారా బాధిత కుటుంబాలకు అత్యవసర సమయంలో సహాయం అందిస్తూ, మృతదేహాలను గౌరవప్రదంగా ఇంటికి చేర్చే బాధ్యతను సంస్థ తీసుకుంటోంది. మార్చి 2026 నెలలో APNRTS మొత్తం 19 ఉచిత అంబులెన్స్ సేవలను అందించింది. ప్రతి అభ్యర్థనను అవసరమైన పత్రాలు సేకరించి, సరైన ధృవీకరణ అనంతరం ప్రాసెస్ చేస్తారు.

అనంతరం అంబులెన్స్ వాహనం మరియు డ్రైవర్ వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేస్తారు. సేవ అమలు సమయంలో అంబులెన్స్ డ్రైవర్ మరియు రిసీవ్ చేసే వ్యక్తితో నిరంతర ఫాలోఅప్ నిర్వహించి, అంబులెన్స్ సమయానికి గమ్యస్థానానికి చేరేలా పర్యవేక్షిస్తారు. చివరగా మృతదేహం గమ్యస్థానానికి సురక్షితంగా చేరిందని కుటుంబ సభ్యులతో నిర్ధారించడం ద్వారా ఈ సేవను సమర్థవంతంగా పూర్తి చేస్తారు.

| S. No | Place of residence | Place of arrival | District |
|---|---|---|---|
| 1 | Kuwait | Hyderabad | Chennai |
| 2 | United Arab Emirates | Hyderabad | Hyderabad |
| 3 | Saudi Arabia | Chennai | Hyderabad |
| 4 | Saudi Arabia | Chennai | Hyderabad |
| 5 | Saudi Arabia | Hyderabad | Hyderabad |
| 6 | United States | Hyderabad | Hyderabad |
| 7 | United Arab Emirates | Hyderabad | Chennai |
| 8 | Oman | Hyderabad | Hyderabad |
| 9 | Kuwait | Chennai | Chennai |
| 10 | Kuwait | Bengaluru | Chennai |
| 11 | Kuwait | Chennai | Chennai |
| 12 | Kuwait | Hyderabad | Chennai |
| 13 | Kuwait | Chennai | Chennai |
| 14 | Kuwait | Chennai | Hyderabad |
| 15 | Kuwait | Hyderabad | Vijayawada |
| 16 | United Kingdom | Hyderabad | Kakinada |
| 17 | Finland | Hyderabad | Guntur |
| 18 | United Arab Emirates | Hyderabad | West Godavari |
| 19 | UAE | Hyderabad | Konaseema |



ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవ ద్వారా విదేశాల్లో నివసించే తెలుగు ప్రవాసులు (NRTs) తమ సెలవుల్లో స్వదేశానికి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్లోని పవిత్ర తీర్థక్షేత్రాలను దర్శించేందుకు ప్రత్యేక సహాయం అందించబడుతుంది. ఈ సేవలో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ 8 దేవాలయాలకు VIP దర్శనం సౌకర్యం మరియు వసతి ఏర్పాట్లు కల్పించబడుతున్నాయి.

ఈ సేవ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా మరియు ఆధ్యాత్మికంగా తమ యాత్రను పూర్తిచేసుకునేలా సహకారం అందుతోంది. మార్చి 2026 నెలలో మొత్తం 622 మంది NRTలు మరియు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్లోని వివిధ దేవాలయాలలో, ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సహా, దర్శనాలు పొందారు. ఈ విధంగా APNRTS టెంపుల్ ట్రావెల్ సేవ ప్రవాస తెలుగు ప్రజలకు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత సులభతరం చేస్తోంది.

| Temple wise | Requests | Pilgrims |
|---|---|---|
| TTD | 173 | 583 |
| Srikalahasti | 3 | 10 |
| Kanipakam | 4 | 15 |
| In-drakeelaadri | 2 | 6 |
| Srisailam | 2 | 4 |
| Annavaram | 2 | 3 |
| Simhachalam | 1 | 1 |
| Total | 187 | 622 |

# ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ముందస్తు చర్యలు



ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్కు చెందిన పర్యాటకులు మరియు మైగ్రెంట్ల భద్రత, తిరిగి స్వదేశానికి తరలింపు (Repatriation) కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) కీలక సమన్వయ పాత్ర పోషిస్తూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA), ప్రభావిత ప్రాంతాల్లోని భారత రాయబార కార్యాలయాలు (Indian Missions), మరియు న్యూ ఢిల్లీ లోని AP భవన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తోంది.

ఇకపోతే, MEA మరియు సంబంధిత రాయబార కార్యాలయాలు జారీ చేసిన అన్ని సూచనలు (Advisories) APNRTS ద్వారా అక్కడ చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్ మైగ్రెంట్లకు సమర్థవంతంగా చేరవేయబడుతున్నాయి. వారి భద్రత దృష్ట్యా, ఉద్యోగదాతలు కల్పించిన నివాసాల్లోనే ఉండాలని, బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించబడింది. ఈ ప్రక్రియలో సహాయం అందించేందుకు APNRTS 24/7 హెల్ప్లైన్ను కూడా ఏర్పాటు చేసింది.

అదనంగా, మైగ్రెంట్లతో నిరంతర సంబంధం కొనసాగించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయబడ్డాయి. వీటి ద్వారా వారికి తరచుగా కౌన్సిలింగ్, ధైర్యం (reassurance), మరియు తాజా సమాచారం (up-dates) అందించబడుతోంది. అలాగే, ప్రతి మైగ్రెంట్కు సంబంధించిన ప్రస్తుత స్థానం వంటి వివరాలను సేకరించి, అవసరమైనప్పుడు త్వరితగతిన చర్యలు తీసుకునేందుకు AP భవన్ అధికారులతో



పంచుకున్నారు.

ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్లో ఉన్న మైగ్రెంట్ల కుటుంబ సభ్యులు తమ సన్నిహితుల గురించి సమాచారం కోసం APNRTSను సంప్రదిస్తున్నారు. ఈ నేపథ్యంలో APNRTS వారికి నిరంతరం తాజా సమాచారం అందిస్తూ, వారి భద్రత కోసం ప్రభుత్వం మరియు భారత రాయబార సంస్థలు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని హామీ ఇస్తోంది. ఇలా APNRTS సమన్వయంతో మైగ్రెంట్ల భద్రత మరియు త్వరిత రిపాట్రియేషన్ కోసం సమగ్ర చర్యలు కొనసాగుతున్నాయి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్లైన్
+91 863 2340678
+91 85000 27678

# ఆదిశంకరాచార్య జయంతి – ఆధ్యాత్మిక జ్ఞానానికి వెలుగుదీపం



భారతదేశ ఆధ్యాత్మిక చరిత్రలో మహత్తర స్థానాన్ని సంపాదించిన మహాయోగి, తత్వవేత్త ఆదిశంకరాచార్య గారి జయంతి ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించబడుతుంది. ఆదిశంకరాచార్య జయంతిని 2026 సంవత్సరంలో వైశాఖ మాసం శుక్ల పక్ష పంచమి రోజైన ఏప్రిల్ 22, 2026 న జరుపుకోనున్నారు.

ఈ పవిత్ర దినం ఆయన ఆలోచనలను, ఉపదేశాలను స్మరించుకునే శుభసందర్భం. కేరళ రాష్ట్రంలోని కలడిలో జన్మించిన ఆదిశంకరాచార్యులు చిన్న వయస్సులోనే అసాధారణమైన మేధస్సును ప్రదర్శించారు. వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించి, భారతదేశమంతటా సంచరిస్తూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రచారం చేశారు. ఆయన బోధించిన అద్వైత వేదాంతం తత్వం ప్రకారం జీవుడు (ఆత్మ) మరియు పరమాత్మ (బ్రహ్మం) వేర్వేరు కాదని, అవి ఒకటేనని భావన. ఆదిశంకరాచార్యులు భజగోవిందం, సౌందర్యలహరి వంటి అనేక అమూల్య గ్రంథాలను రచించారు. ఈ రచనల ద్వారా సులభమైన భాషలో లోతైన ఆధ్యాత్మిక సత్యాలను ప్రజలకు అందించారు. అలాగే ఆయన భారతదేశంలో నాలుగు ముఖ్యమైన పీఠాలను స్థాపించి ధర్మాన్ని బలపరిచారు. జయంతి రోజున భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ఆయన బోధనలను అధ్యయనం చేస్తారు. ఈ సందర్భం మనకు జీవితం యొక్క నిజస్వరూపాన్ని తెలుసుకోవడానికి, ధర్మమార్గంలో నడవడానికి ప్రేరణనిస్తుంది. మొత్తానికి, ఆదిశంకరాచార్య జయంతి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది ఆధ్యాత్మిక అవగాహనకు మార్గదర్శకం. ఆయన చూపిన దారిలో నడిస్తే జీవితం శాంతి, ఆనందాలతో నిండిపోతుంది.

భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయంలో అత్యంత గంభీరమైన మరియు ప్రభావవంతమైన సిద్ధాంతంగా నిలిచిన అద్వైత వేదాంతం, మనిషి జీవన సత్యాన్ని అర్థం చేసుకునే దారిని చూపిస్తుంది. ఈ తత్వాన్ని సమగ్రంగా ప్రపంచానికి పరిచయం చేసి విస్తరించిన మహనీయుడు ఆదిశంకరాచార్య. “అద్వైతం” అనే పదానికి “రెండు కాదు” అనే అర్థం; అంటే ఈ సృష్టిలో కనిపించే భేదాలన్నీ పైకి మాత్రమే, అసలు పరమసత్యం ఒకటే — అది బ్రహ్మం. ఈ సిద్ధాంతం ప్రకారం బ్రహ్మమే

శాశ్వత సత్యం; మనం చూస్తున్న జగత్తు మాయ లేదా తాత్కాలిక ప్రత్యక్షం; అలాగే మనలోని ఆత్మ కూడా బ్రహ్మమే అనే భావన ప్రధానంగా నిలుస్తుంది. "అహం బ్రహ్మాస్మి" అనే మహావాక్యం ఈ సత్యాన్ని సులభంగా తెలియజేస్తుంది. బ్రహ్మం అనేది రూపరహితమైనది, మార్పులేనిది, సత్-చిత్-ఆనంద స్వరూపమైనది. అయితే అజ్ఞానం లేదా మాయ కారణంగా మనం ఈ నిజాన్ని గ్రహించలేక, మనల్ని శరీరం, మనస్సుగా భావిస్తూ భిన్నత్వాన్ని అనుభవిస్తాం. చీకటిలో తాడును పాముగా పొరబడినట్లే, ప్రపంచాన్ని నిజమైనదిగా భావించడం కూడా అజ్ఞాన ఫలితం. నిజజ్ఞానం పొందినప్పుడు మనిషి "నేను శరీరం కాదు, నేనే బ్రహ్మం" అనే అనుభూతిని పొందుతాడు. ఇదే మోక్షం – పునర్జన్మ చక్రం నుండి విముక్తి పొందడం మరియు ఆత్మ–బ్రహ్మ ఏకత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించడం. ఈ స్థితిని సాధించడానికి శ్రవణం, మననం, నిదిధ్యాసనం అనే మూడు దశలను అనుసరించాలి, అంటే శాస్త్రాలను వినడం, ఆలోచించడం, ధ్యానం ద్వారా అనుభవించడం. సముద్రంలో అలలు వేర్వేరుగా కనిపించినా అవన్నీ సముద్రమే అయినట్లే, మనుషులు వేర్వేరుగా కనిపించినా అసలు సత్యం ఒకటే. ఈ విధంగా అద్వైత వేదాంతం భేదభావాలను తొలగించి, మనిషిని అంతరంగ శాంతి, నిజజ్ఞానం వైపు నడిపించే మహత్తర జీవన మార్గంగా నిలుస్తుంది.



# ఏప్రిల్ 18 - ప్రపంచ వారసత్వ దినోత్సవం (World Heritage Day)




ప్రతి సంవత్సరం ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వారసత్వ దినోత్సవంను ఘనంగా జరుపుకుంటారు. ఈ దినాన్ని UNESCO ప్రోత్సాహంతో నిర్వహిస్తారు. దీని ప్రధాన లక్ష్యం ప్రపంచంలోని సాంస్కృతిక (Cultural) మరియు సహజ (Natural) వారసత్వ సంపదల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, వాటి పరిరక్షణపై అవగాహన పెంపొందించడం. ఈ ప్రపంచంలో ప్రతి దేశానికి తన ప్రత్యేకతను తెలియజేసే అనేక చారిత్రక కట్టడాలు, పురాతన నగరాలు, ఆలయాలు, కోటలు, గుహలు, కళాఖండాలు మరియు సంప్రదాయాలు ఉన్నాయి. ఇవన్నీ కలిపి మన "వారసత్వం"గా భావిస్తాం. ఈ వారసత్వం మన పూర్వీకుల ప్రతిభ, సంస్కృతి, జీవన విధానానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. అయితే కాలక్రమేణా ప్రకృతి విపత్తులు, కాలుష్యం, నిర్లక్ష్యం, అజాగ్రత్తల వల్ల ఈ విలువైన సంపద నశించే ప్రమాదం ఉంది. అందుకే వాటిని సంరక్షించడం అత్యంత అవసరం.భారతదేశం వారసత్వ సంపదలో విశేషమైన స్థానం కలిగిన దేశం. దేశవ్యాప్తంగా అనేక ప్రపంచ వారసత్వ ప్రదేశాలు ఉన్నాయి.

ఉదాహరణకు Taj Mahal, Hampi, Ajanta Caves, Ellora Caves వంటి ప్రదేశాలు ప్రపంచానికి భారతీయ కళా వైభవాన్ని చాటుతున్నాయి. ఇవి కేవలం పర్యాటక కేంద్రాలు మాత్రమే కాకుండా, మన



సంస్కృతి, చరిత్రకు జీవంతమైన సాక్ష్యాలు.ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాయి. అవగాహన ర్యాలీలు, సదస్సులు, వ్యాసరచన పోటీలు, ఫోటోగ్రఫీ ప్రదర్శనలు వంటి కార్యక్రమాల ద్వారా యువతలో వారసత్వ పరిరక్షణపై చైతన్యం పెంచుతారు.ఈ దినం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది — వారసత్వం కేవలం గతానికి చెందినది కాదు; అది మన భవిష్యత్తుకూ ఆధారం. మనం ఈ సంపదను సంరక్షిస్తేనే, రాబోయే తరాలు కూడా దాని విలువను అనుభవించగలవు. కాబట్టి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా వారసత్వ కట్టడాలను కాపాడాలి, వాటి పట్ల గౌరవాన్ని పెంపొందించాలి. మొత్తానికి, ప్రపంచ వారసత్వ దినోత్సవం మన సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలను గుర్తు చేస్తూ, వాటి సంరక్షణకు మనందరినీ ప్రేరేపించే ఒక ముఖ్యమైన దినం.

### తాజ్ మహల్

తాజ్ మహల్ భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన చారిత్రక స్మారక చిహ్నం. ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా నగరంలో ఉంది. మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం 17వ శతాబ్దంలో నిర్మించాడు. తెల్లని రాతితో నిర్మించిన ఈ అద్భుత కట్టడం ప్రేమకు ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. దీనికి ఉన్న సుందర నిర్మాణ శైలి, సమానత (symmetry), ఉద్యానవనాలు, నీటి కాలువలు ప్రత్యేక ఆకర్షణలు. తాజ్ మహల్‌ను UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఇది ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటిగా కూడా ప్రసిద్ధి చెందింది. ప్రతీ సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు ఈ అద్భుత నిర్మాణాన్ని చూడటానికి వస్తారు. తాజ్ మహల్ భారతీయ కళా వైభవానికి ఒక గొప్ప ఉదాహరణ.



## హంపి

హంపి భారతదేశంలోని అత్యంత ప్రాచీన మరియు చారిత్రక ప్రదేశాలలో ఒకటి. ఇది కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లాలో ఉంది. ఒకప్పుడు ఇది గొప్ప విజయనగర సామ్రాజ్యం రాజధానిగా వెలుగొందింది. హంపిలో విస్తారంగా కనిపించే దేవాలయాలు, రాజభవనాలు, రథాలు, శిల్పాలు ఆ కాలంలోని శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబిస్తాయి. ముఖ్యంగా విఠల ఆలయం, రాతి రథం (Stone Chariot), విరూపాక్ష ఆలయం వంటి కట్టడాలు ప్రసిద్ధి చెందాయి. ఈ ప్రదేశాన్ని UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. హంపి యొక్క నిర్మాణ శైలి, కళాత్మకత, చారిత్రక ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. ప్రస్తుతం హంపి ఒక ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా నిలిచింది. ఇది భారతీయ సంస్కృతి, చరిత్రకు ఒక గొప్ప నిదర్శనం.



## అజంతా గుహలు

అజంతా గుహలు మహారాష్ట్ర రాష్ట్రంలోని ఔరంగాబాద్ సమీపంలో ఉన్నాయి. ఇవి ప్రధానంగా బౌద్ధ మతానికి చెందిన గుహాల సముదాయం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దం నుండి క్రీస్తుశకం 6వ శతాబ్దం వరకు నిర్మించబడ్డాయి. అజంతా గుహలు లోపల ఉన్న చిత్రకళ (murals) మరియు శిల్పకళ ప్రపంచప్రసిద్ధి చెందాయి. బుద్ధుని జీవితం, ఉపదేశాలను ప్రతిబింబించే ఈ చిత్రాలు భారతీయ కళా వైభవానికి గొప్ప ఉదాహరణ. ఇవి UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించబడ్డాయి.



## ఎల్లోరా గుహలు

ఎల్లోరా గుహలు కూడా మహారాష్ట్రలోనే అజంతా సమీపంలో ఉన్నాయి. ఇవి హిందూ, బౌద్ధ, జైన మతాలకు చెందిన గుహాల సముదాయం కావడం ప్రత్యేకత. క్రీస్తుశకం 6వ శతాబ్దం నుండి 10వ శతాబ్దం వరకు నిర్మించబడ్డాయి. ఇందులోని కైలాసనాథ ఆలయం (Kailasa Temple) ఒకే రాతితో చెక్కబడిన అద్భుత నిర్మాణం. ఎల్లోరా గుహలు భారతీయ శిల్పకళ, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. ఇవి కూడా UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించబడ్డాయి.

# ఏప్రిల్ 26 - ప్రపంచ మేధస్సు సంపత్తి దినోత్సవం

# (World Intellectual Property Day)




ప్రతి సంవత్సరం ఏప్రిల్ 26న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మేధస్సు సంపత్తి దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తారు. ఈ దినాన్ని World Intellectual Property Organization స్థాపించింది. మానవ మేధస్సు ద్వారా సృష్టించబడే ఆవిష్కరణలు, సాహిత్య రచనలు, కళాఖండాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి సృజనాత్మక కృషి విలువను గుర్తించడం మరియు వాటిని రక్షించాల్సిన అవసరంపై అవగాహన పెంపొందించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం."మేధస్సు సంపత్తి" (Intellectual Property – IP) అనేది మన ఆలోచనల నుంచి పుట్టిన సృష్టులకు సంబంధించిన హక్కులను సూచిస్తుంది. ఈ హక్కులు సృష్టికర్తల కృషిని రక్షించడమే కాకుండా, కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తాయి. మేధస్సు సంపత్తి ప్రధానంగా మూడు రకాలుగా విభజించబడుతుంది: పేటెంట్లు (కొత్త ఆవిష్కరణలకు), కాపీరైట్ (పుస్తకాలు, పాటలు, సినిమాలు వంటి సృజనలకు), ట్రేడ్‌మార్కులు (బ్రాండ్ పేర్లు, లోగోలు). ఇవి సృజనాత్మకతను కాపాడుతూ, ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం చేస్తాయి.

ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలు, పరిశ్రమలు కలిసి సెమినార్లు, వర్క్‌షాప్‌లు, అవగాహన కార్యక్రమాలు చేపడతాయి. యువతలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం, ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తారు. డిజిటల్ యుగంలో మేధస్సు సంపత్తి ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఇంటర్నెట్ ద్వారా సమాచార మార్పిడి వేగంగా జరుగుతున్న ఈ కాలంలో, సృష్టుల కాపీ చేయడం సులభమైంది. అందువల్ల రచయితలు, కళాకారులు, ఆవిష్కర్తలు తమ హక్కులను రక్షించుకోవడం అత్యంత అవసరం. అదే సమయంలో ఇతరుల సృష్టులను గౌరవించడం కూడా సమాజ బాధ్యత.ఈ దినం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది "సృజనాత్మకతే అభివృద్ధికి మూలం." అందువల్ల ప్రతి వ్యక్తి తన ఆలోచనలను విలువైన సంపత్తిగా భావించి, వాటిని రక్షించుకోవడమే కాకుండా, కొత్త ఆవిష్కరణలకు దారితీయాలి. ప్రపంచ మేధస్సు సంపత్తి దినోత్సవం సృజనాత్మకతను గౌరవించే, ఆవిష్కరణలను ప్రోత్సహించే ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుంది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# గోంగూర నిల్వ పచ్చడి



ఆంధ్ర వంటకాలలో గోంగూర నిల్వ పచ్చడి ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇది కేవలం ఒక పచ్చడి మాత్రమే కాదు – ఆంధ్రుల ఆహార సంస్కృతి, సంప్రదాయం, రుచుల వైవిధ్యాన్ని ప్రతిబింబించే అద్భుతమైన వంటకం. గోంగూర ఆకుల సహజ పులుపు, మసాలాల ఘాటు, నువ్వుల నూనె సువాసన అన్ని కలిసినప్పుడు ఏర్పడే ఈ రుచి మాటల్లో చెప్పలేనిది. ఈ పచ్చడి రుచి మొదట నాలుకపై తగిలేది గోంగూర యొక్క ప్రత్యేకమైన పులుపు. వెంటనే ఎండు మిరపకాయల ఘాటు మెల్లగా వ్యాపించి, రుచిని మరింత మసాలా రుచిగా మారుస్తుంది. వెల్లుల్లి రుచి ఇందులో ప్రత్యేకం. మెంతులు, ఆవాలు తాలింపు వల్ల కొద్దిగా చేదు, సువాసన కలిసిపోయి పచ్చడి మరింత రుచికరంగా మారుతుంది. నిల్వ పచ్చడి కావడం వల్ల, రోజులు గడిచేకొద్దీ దీని రుచి మరింత పెరుగుతుంది. నూనెతో కలిసిన గోంగూర ముద్దలో మసాలాలు బాగా ఇమిడిపోతాయి, అందువల్ల సమతుల్య రుచి అనుభూతి కలుగుతుంది. వేడి వేడి అన్నంలో నెయ్యి వేసి ఈ గోంగూర నిల్వ పచ్చడిని కలిపి తింటే అసలైన ఆంధ్ర రుచి తెలుస్తుంది. కొద్దిగా ఉల్లిపాయ ముక్కలు కలిపితే మరింత రుచిగా అనిపిస్తుంది. రోటీలు, దోశలు, ఇడ్లీతో కూడా ఇది బాగా సరిపోతుంది. మొత్తానికి, గోంగూర నిల్వ పచ్చడి అనేది కాలంతో పాటు మరింత రుచిని పెంచుకునే అరుదైన వంటకం. ఒకసారి రుచి చూసినవారు ఈ పులుపు–ఘాటు కలయికను ఎప్పటికీ మరిచిపోలేరు. ఇది నిజంగా ఆంధ్ర ఇంటి అసలైన రుచికి ప్రతీక.

## అవసరమైన పదార్థాలు

* గోంగూర ఆకులు – 1 కిలో
* ఎండు మిరపకాయలు – 100 గ్రాములు
* ఉప్పు – 150 గ్రాములు (సుమారు)
* వెల్లుల్లి – 50 గ్రాములు
* మెంతులు – 2 టీస్పూన్లు
* ఆవాలు – 2 టీస్పూన్లు
* నూనె (సాధారణంగా నువ్వుల నూనె) – 250 మి.లీ

## తయారీ విధానం

1. **గోంగూర సిద్ధం చేయడం:** గోంగూర ఆకులను శుభ్రంగా కడిగి పూర్తిగా నీరు లేకుండా ఎండబెట్టాలి. నీరు ఉంటే పచ్చడి పాడవుతుంది.
2. **వేయించడం:** పెద్ద కడాయిలో గోంగూరను నూనె లేకుండా లేదా కొద్దిగా నూనెతో వేయించి, పూర్తిగా ముద్దలా అవే వరకు ఉడికించాలి. చల్లారనివ్వాలి.
3. **మసాలా తయారీ:** ఎండు మిరపకాయలు, మెంతులు, ఆవాలు వేయించి చల్లారిన తర్వాత పొడి చేసుకోవాలి.
4. **గ్రైండింగ్:** గోంగూర ముద్దలో మసాలా పొడి, ఉప్పు, వెల్లుల్లి వేసి మిక్సీలో గట్టిగా గ్రైండ్ చేయాలి.
5. **తాలింపు (ఐచ్ఛికం):** నూనె వేడి చేసి ఆవాలు వేయించి పచ్చడిలో కలిపితే రుచి పెరుగుతుంది.
6. నిల్వ విధానం: పూర్తిగా చల్లారిన తర్వాత గాజు సీసాలో లేదా సిరామిక్ జాడీలో వేసి పైకి నూనె పొర ఉండేలా పోయాలి.

## నిల్వ చిట్కాలు

* ఎప్పుడూ తడి లేకుండా చూసుకోవాలి
* పొడి స్పూన్‌తో మాత్రమే తీసుకోవాలి
* పైకి నూనె పొర ఉండటం వల్ల పచ్చడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది


NRT
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్ర భరోసా బీమా
ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం APNRT Society ద్వారా అందిస్తున్న పధకం "ప్రవాసాంధ్ర భరోసా బీమా'
18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఉద్యోగులు లేదా వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం 590/- రూపాయలు.... విద్యార్థులు అయితే ఒక సంవత్సరానికి కేవలం 218/- రూపాయలు చెల్లించి ఈ బీమా పొందవచ్చు.
ఈ బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం.
ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు లక్ష రూపాయిలు వరకు....
బీమా తీసుకున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి హాస్పిటల్ ఖర్చులకు 50 వేల రూపాయిలు వరకు....
మరెన్నో ప్రయోజనాలు....
కావాల్సిన పత్రాలు డాక్యుమెంట్స్ : పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ, పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ, ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్).
Scan & Login for PBB Registration
మరిన్ని వివరాలకు : APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్ +91 863 2340678 , వాట్సాప్ నెంబర్ +91 8500027678, insurance@apnrts.com ను సంప్రదించగలరు.



NRT
AP Non Resident Telugu Society





# Pravasandhra Bharosa Bima

**Insurance policy for Telugu Students Worldwide is at**

## 218/- only for 1 year

*(Age group in between 18–60 old)*



- The Government of Andhra Pradesh, through APNRT Society, has launched the Pravasandhra Bharosa Bima (PBB) scheme to ensure safety and support for AP students studying overseas.

Benefits for Students:

- 1. **Accidental Death / Permanent Disability:** ₹10,00,000 coverage for accidental death or permanent disability while studying abroad.
- 2. **Airfare Reimbursement (Insured / Dead Body + Attendant):** Economy class airfare for the insured or mortal remains, plus one attendant, in case of accidental death or permanent disability.
- 3. **Medical Expenses:** Up to ₹1,00,000 per policy period due to accidental injuries (maximum ₹50,000 per hospitalization – valid worldwide).
- 4. **Airfare Reimbursement (If Medically Unfit):** One-way airfare to India if the insured becomes medically unfit due to an accident and cannot continue studies.

**Required Documents: For Employees / Migrant Workers & Students:**

- *Passport (Front & Back); Andhra Pradesh Address Proof*
- *Visa / Work Permit / Employment Proof/ Offer Letter / Education Proof*

*Scan & Login for PBB Registration*

**For Enquiry: APNRTS 24/7 - Helpline Number +91 863 2340678,**
**Whatsapp Number : +91 8500027678, Email us at : insurance@apnrts.com**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే



N₹T
AP Non Resident Telugu Society

N₹T
AP Non Resident Telugu Society

## SCAN Here for APNRTS
### Membership QUICK Registration

HELP LINE
+91 8632340678
+91 8500027678
24 HOURS
MORE INFORMATION
https://apnrts.ap.gov.in
info@apnrts.com

*Powered by* NamastheAndhra.com